# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 27 | మే | 2024 పేజీలు: 5


## నేడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి మే 26 (ప్రజా జ్యోతి) : నేడు జరిగే ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో గ్రాడియట్స్ మరియు ఉద్యోగస్తులు వారి యొక్క ఓటు హక్కును ప్రశ్నించే గొంతుక ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపియాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కోరారు



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిడమనూరు మండల యువత



నిడమనూరు,మే 26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాసంలో ఆదివారం రావుల సైదులు యాదవ్(పిఏ)సహకారంతో నల్గొండ జిల్లా నిడమనూరు మండలం రాజన్న గూడెం, వెనిగండ్ల గ్రామాలకు చెందిన పలువురు యువకులు ఆదివారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం యువకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా నిడమనూరు మండలాన్ని రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి లో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఆయన కలిసిన వారిలో నల్లపూరాజు వెంకన్న ,కోరాపిడత పురుషోత్తం ,వీసాల బిక్షం ,వీసాల సత్తి ,చల్ల నాగరాజు ,శీలం కోటేష్ ,కారంపూడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే

# కఠినమైన చర్యలు

### 1100 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

### జిల్లా ఎస్పి చందనా దీప్తి



నల్లగొండ, మే 26 (ప్రజా జ్యోతి): రేపు నిర్వహించనున్న పట్టాభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని రకాల భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఏం.యల్.సి ఉప ఏన్నికలకు జిల్లా వ్యాప్తంగా సజావుగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా ఎస్పి పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ 5 గురు డీఎస్పీలు 22 మంది సిఐలు 64 మంది యస్.ఐలతో కలిపి మొత్తం1100 మంది సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.రేపు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 97 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో పట్టభద్రుల నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ,పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కావున పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన

# సామాగ్రి,సిబ్బంది



మిర్యాలగూడ, మే 26,( ప్రజా జ్యోతి )నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు ఎన్నికల సామాగ్రితో సాయంత్రం చేరుకున్నారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 28 పోలింగ్ స్టేషన్ లలో సుమారు 14,000 మంది పట్టభద్రుల ఓటర్లున్నారు. ఆయా కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మిర్యాలగూడ పట్టణం, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు సెక్టార్ ఆఫీసర్లయిన మిర్యాలగూడ, వేములపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మలు పోలీస్ భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని చేర్చారు. వారికి ఆర్ఐలు టి. రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంలు సహాయకులుగా వున్నారు.వారి వెంట బిఎల్ఓలు బి.పార్వతి, నాగమణి, అరుణలున్నారు.



## పిడుగుపాటుకు గంగిరెద్దు మృతి



హాలియా,మే26(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని ఆంజనేయ రైస్ మిల్ సమీపంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా వర్షం కురిసి పిడుగుపాటు సంభవించడంతో గంగిరెద్దు మృతి చెందింది.వివరాల్లోకి వెలితే బొడ్డుపల్లి లింగయ్య గత 20 సంవత్సరాల నుంచి అనుముల మండల పరిసర ప్రాంతాల్లో. గంగిరెద్దు ఆడిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు.ఆదివారం సాయంత్రం ఆకస్మాత్తుగా వర్షం కురిసి పిడుగుపాటుకు రూ 80 వేల విలువ చేసే గంగిరెద్దు అకస్మాత్తుగా మరణించడంతో బొడ్డుపల్లి లింగయ్య లబో దిబో మంటూ విలపిస్తున్నాడు.జీవనోపాధి కోల్పోయిన లింగయ్యను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



గరిడేపల్లి మే 26(ప్రజా జ్యోతి): ఉప ఎన్నికలకు సంబంధించి అధికారులు సర్వం సిద్ధం చేశారు.సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండల పరిధిలో పట్టభద్రుల ఓటర్లు మహిళా ఓటర్లు 795 మంది పురుష ఓటర్లు 1786 మంది ఉన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాగా పోలింగ్ కు ముగ్గురు పిఓలు ముగ్గురు ఏపీవోలు తొమ్మిది మంది ఓపివో ఎలక్షన్ ఆఫీసర్లు ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు.

## అన్నదానం మహాదానం

నడిగూడెం మే 26 ( ప్రజా జ్యోతి ): ఆదివారం నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పాల కాయలు కొట్టి ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి



మాట్లాడుతూ.... అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నాన్ని ఎవరు కూడా వృధా చేయకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ, శ్రీనివాస్ రెడ్డి ,శ్రీను, మాజీ సర్పంచ్ గుర్రం నీలిమ గాంధీ, కృష్ణారెడ్డి ,పార్థు ,గ్రామ శాఖ అధ్యక్షులు విడిదొడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోతె మే 26 (ప్రజా జ్యోతి): మోతె మండల పరిధిలోని నామవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు వారి బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారికి విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులను ఘనంగా సన్మానించినారు.పాలు గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు 50 మంది పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### బిఆరెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి : బూడిద దేవేందర్ రెడ్డి



చౌటుప్పల్ మే 26 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు బూడిద యుగేందర్ రెడ్డి,బూడిద దేవేందర్ రెడ్డి,బూడిద నరేందర్ రెడ్డి,బూడిద మోహన్ రెడ్డి,బూడిద సుదర్శన్ రెడ్డి లు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలని అంశాల మీద సుదీర్ఘ చర్చ జరిగింది.అనంతరం బూడిద దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న సర్పంచ్ ఎన్నికలో సర్పంచ్ అవకాశం ఇస్తే గ్రామాని అభివృద్ధి చేస్తా అన్నారు. సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం బూత్ స్థాయి నాయకులు ప్రణాళికాబద్దంగా పనిచేయాలన్నారు. బిఆరెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బూడిద యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, తొర్పునూరి బాలరాజ్ గౌడ్,కొండ విజయ్ కుమార్ రెడ్డి, మల్కాపురం లింగస్వామి,ఎచూరి నరసింహ,పాక రాము, బొమ్మ కిష్టయ్య, జనిగాల నర్సింహ,ఎచూరి అనిల్, బద్దం శ్రీకాంత్,వడేపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి రవి, బొమ్మ నాగరాజు,కుంటి రాజు, పాక లక్ష్మణ్,పెంబళ్ల మల్లయ్య, పిన్నింటి యాదిరెడ్డి, పాటి బుచ్చి రెడ్డి, మాల్కాపురం నరేష్,గూడూరి కృష్ణ రెడ్డి,గట్టు వీరేష్,బొమ్మ రాములు, పిన్నింటి జంగారెడ్డి, బిఆరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతీకార కక్షలతో వ్యక్తి దారుణ హత్య





మోతె మే 26( ప్రజా జ్యోతి ): ప్రతీకార కక్షలతోనే వ్యక్తి దారుణ హత్య కు గురైన ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం రామ చంద్ర పల్లె కు చెందిన నందికొండ సైదులు సావిత్రమ్మ పెద్ద కుమారుడు నందికొండ వెంకన్న అలియాస్ వెంకటేశ్వర్లు వయస్సు 25 సంవత్సరాల యువకుడు గత నాలుగు రోజులుగా కనిపించడం లేదని సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా అదివారం నాడు మోతె మండల పరిధిలోని రాఘవ పురం స్టేజి గ్రామం లో ని చుట్టు గుంట చెరువు సమీపం లోని బండ ప్రక్కన సగం కాలిపోయిన శవం లభ్యం కావడం తో పోలీసుల సమాచారం మేరకు మృతుని కుటుంబ సభ్యులు సంఘటన స్థలాన్ని చేరుకొని గతం లో జరిగిన పలు ఘటనలు మీడియాకు తెలిపారు. కట్టంగూర్ మండల పరిధిలోని రసూల్ గూడ కు చెందిన తోటి స్నేహితునితో గొడవ జరగడం తో ఆ ఘర్షణ లో నా కొడుకు ఉన్నాడనీ కేసు పెట్టడం తో కొంత కాలం జైలుకు వెళ్ళి వచ్చిన తరువాత సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామం లో తన స్వంత పెద్దమ్మ



ఇంటి వద్ద సుమారు గా ఒక సంవత్సర కాలం గా అంటూ సూర్యాపేట లోని ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ లో పని చేస్తున్నాడని ప్రతికార కక్షలతో నాకొడుకుని లేకుండా చేశారని రోదిస్తూ తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము

### చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

పెన్ పహాడ్ ప్రతినిధి మే 26 (ప్రజా జ్యోతి): చీదెళ్ళ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి ప్రమీల పెద్ద కుమారుడు జులగంటి రాజశేఖర్ రెడ్డి మమత దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి హాజరై జూలకంటి రాజశేఖర్ రెడ్డి మమత కూతుళు సరయు- భవితలను ఆదివారం మండల కేంద్రంలో సత్యా గార్డెన్స్ లో చిరంజీవులను ఆశీర్వదించినారు.





ఈ కార్యక్రమంలో సరియా భవితల బాబాయి జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, చీదెళ్ల మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, కీర్తి వెంకట్రావ్,మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల ముఖ్య నాయకులు భారీగా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు .

# శాసనమండలి పట్టభద్రుల పోలింగ్‌కు సర్వం సిద్ధం

## -నేడే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

నాంపల్లి,మే,26(ప్రజాజ్యోతి):నల్గొండ–ఖమ్మం–వరంగల్ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నికల అధికారులు, నాంపల్లి తహసీల్దార్ దేవా సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ బూత్ 585 కేంద్రంలో పురుషులు 846 మంది, మహిళలు 441మంది, మొత్తం 1287 మంది పట్టభద్రులు ఓటు కలిగి ఉన్నారని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం జరిగే పట్టభద్రుల ఎన్నికలకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రం వద్ద తగిన వసతులు కల్పించినట్లు తెలిపారు.ఓటర్లు తమ యొక్క ఓటు హక్కును ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. ఓటర్లు ఓటు వినియోగించుకోవడానికి వచ్చేటప్పుడు ఓటర్ స్లిప్పు, ఏదైనా ఐడి ప్రూఫ్ తీసుకొని రావాలన్నారు. ప్రతి ఓటరు బరిలో ఉన్న మొత్తం అభ్యర్థుల్లో ఒక్కరికి లేదా కొందరికి లేదా అందరికీ ఓటు వేయవచ్చునీ అన్నారు. ఓటు వేసిన అనంతరం బ్యాలెట్ పేపర్ ను బాక్స్ లో వేయకుండా తీసుకెళ్తే కేసు నమోదు అవుతుందన్నారు.




అనంతరం స్థానిక ఎస్సై బి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారి డిఈ, పిఓ సుధాకర్ రెడ్డి, స్థానిక ఆర్ఐ దయాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, జందార్ నరసింహ, ఎన్నికల, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సంకినపల్లి కొండల్ రెడ్డి మృతి బాధాకరం

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మే 26 (ప్రజా జ్యోతి )దేవరకొండ మండలంలోని జిలేపల్లి గ్రామానికి చెందిన సంకన పెల్లి కొండల్ రెడ్డి మృతి మృతి చెందడం బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. అనంతరం భౌతికకాయానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తాటికొల్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి బాల నారాయణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నియోజక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సంకేపల్లి యాదవెందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, ధనరాజ్ యాదవ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆదరాభిమానాలు గురువులకు గొప్ప వరం

## చైతన్య పాఠశాల అధినేత మే రెడ్డి దామోదర్ రెడ్డి

హుజూర్ నగర్ మే 26 ( ప్రజా జ్యోతి): విద్యార్థులు అందించే నిజమైన ఆదరాభిమానాలే గురువులకు గొప్ప వరమని చైతన్య పాఠశాల అధినేత మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు చైతన్య పాఠశాలలో ఎస్. ఎస్. సి. విద్యనభ్యసించిన 2002-2003 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకునేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఆనాటి విద్యార్థుల క్రమశిక్షణ, అనుభవాలు, విజయాలను ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ మరిన్ని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అనంతరం ఆనాటి విద్యార్థులు తమ గురువులను బొకేలు శాలువాలతో సన్మానించారు.తాము పాఠశాలలో చదివిన కాలంలో జ్ఞాపకాలను అనుభవాలను నెమరేసుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకొని చిన్ననాటి అనుభవాలను ఆటపాటలతో పంచుకున్నారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,దయాకర్ రెడ్డి, రామలింగ చారి, అమీరుద్దీన్, జనార్దన్ రెడ్డి, తిరుపతయ్య,బాల శీను, సోమయ్య, వెంకన్న, నలమాద శీను,మాధవి,రాజేశ్వరి,పద్మావతి,ప్రమీల, పిల్లలమర్రి శ్రీనివాసరావు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వాసి వాకిటి మధుకు అంతర్జాతీయ పురస్కారం



మిర్యాలగూడ, మే 26,( ప్రజా జ్యోతి ):మీడియా, కమ్యూనికేషన్ రంగాలలో కృషి చేసిన జర్నలిస్ట్, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్ తాజ్ దక్కన్ హోటల్‌లో ఈ నెల 24న జరిగిన యూనివర్శిటీ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన 10 మందికి గౌరవ డాక్టరేట్ లను, 35 మందికి భారత్‌కే అన్మోల్ అవార్డులను తెలంగాణా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బహూకరించారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా మిస్ ఆసియా ఇంటర్నేషనల్ రష్మి ఠాకూర్, యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. వాకిటి మధు గతంలో మిర్యాలగూడలో జర్నలిస్టుగా, ఆకాశవాణిలో సహాయ కార్యక్రమాల నిర్వాహకుడిగా, హైదరాబాద్ దూరదర్శన్ లో న్యూస్ రీడర్ గా, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యునిగా, ఎఫ్డీసిలో స్క్రిప్ట్ రైటర్ గా పనిచేశారు. గతంలో ప్రజా సంబంధాలపై రెండు పుస్తకాలను, భారతీయ సినిమాపై ఒక పుస్తకాన్ని రచించారు. ప్రస్తుతం వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుడిగా, భారత ప్రజా సంబంధాల సొసైటీ జాతీయ సభ్యునిగా పనిచేస్తున్నారు. మధుకు అంతర్జాతీయ పురస్కారం పట్ల మిర్యాలగూడ చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రయాణికుల పట్ల ఉదారతను చాటుకున్న లయన్స్ క్లబ్,మీల్స్ ఆన్ వీల్స్ టీం



మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ) : విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో నిలిచిన శబరి ఎక్స్ ప్రెస్ గంటల కొద్దీ స్టేషన్లో ఆగవలసి వచ్చింది. సమాచారం అందుకున్న మిర్యాలగూడ మీల్స్ అన్ వీల్స్ టీం, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, భాస్కర, డైమండ్,సి జె ఎస్ ఎస్ దివ్యాంగ ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అల్పాహార పంపిణీ చేశారు. వారి వితరణకి ప్రయాణికులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీల్స్ అన్ వీల్స్ టీం లీడర్స్ బి. ఎం. నాయుడు, కోల సైదులు ముదిరాజ్, ఏచూరి మురహరి,భాగ్యలక్ష్మి, వాలంటీర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు

## గౌని నరేష్



కనగల్ ,మే 26 (ప్రజా జ్యోతి): నల్లగొండ - ఖమ్మం - వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కనగల్ కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. కనగల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మండలంలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. యువజన కాంగ్రెస్ నాయకులు గౌని నరేష్, కనగల్ కెవిఆర్ సోషల్ మీడియా అధ్యక్షులు పోలే విజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలే హేయంబర్, బీసీ యువనేత కోర్వి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిరుమలగిరి మే 26 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యా మందిర్ 2003 -2004 సంవత్సరం విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత జరిగిన ఆత్మీయ కలయిక వారికి విద్య నేర్పిన గురువులకు సన్మానం మరియు తోటి విద్యార్థులతో వాళ్ళ స్కూలు నాటి అనుభవాలు గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో వినోదంగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి వీరయ్య రాములు ఎరుకల శ్రీనివాస్ అశోక్ రెడ్డి నారాయణ సతీష్ రాజేష్ ఖన్నా తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీనరసింహ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



హుజూర్ నగర్ మే 26 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని లక్కవరం గ్రామానికి చెందిన ఇలాసాగరపు ఆదినారాయణ గత నాలుగు సంవత్సరాలుగా పక్షవాతం వచ్చి ఆర్థికంగా కుటుంబ వెనుకబడడం తో అదే గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ యూత్ సభ్యులు ఆదినారాయణ కుటుంబానికి రెండు నెలలకు సరిపడు కిరాణా సరుకులు బియ్యం మెడిసిన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకునే వారు శ్రీ లక్ష్మీనరసింహ యూత్ వారిని సంప్రదించాలని కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 919912410878 ఈ కార్యక్రమంలో గొట్టేముక్కల నరసింహ రెడ్డి, కీత చందరావు, రాము,వెంకటేశ్వర్లు,గోపి,నవీన్,చందు, విజయ్,యాదగిరి,

## జాతీయ మానవ హక్కుల సంఘము నూతన మండల అధ్యక్షుడు గా ఎన్నికయిన అనిల్ యాదవ్



కొండమల్లేపల్లి మే 26 ప్రజా జ్యోతి: జాతీయ మానవ హక్కుల సంఘము కొండమల్లెపల్లి నూతన మండల అధ్యక్షుడు గా మండల పరిధిలోని పెండ్లి పాకల గ్రామానికి చెందిన బచ్చన బోయిన అనిల్ యాదవ్ శనివారం కొండమల్లెపల్లి లోని జాతీయ మానవ హక్కుల సంఘం కార్యాలయంలో ఏకగ్రీవం గా ఎన్నుకునట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గా ఎన్నికయిన అనిల్ యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జాతీయ మానవ హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ బి రాథోడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాష, రాష్ట్ర లీగల్ అడ్వైసర్ జున్ను ఇద్దయ్య జిల్లా కోశాధికారి పెద్దిశెట్టిసత్యంలకు కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ మానవ హక్కుల సంఘములో పనిచేస్తూ అన్నివర్గాల ప్రజలకు న్యాయ పరమైన సేవలు అందించడమే తన లక్ష్యమని అనిల్ యాదవ్ అన్నారు.మండల పరిధిలోని ప్రజలు ఎవరైనా తమ హక్కులకు భంగం కలిగిన , ఎవరైనా తమ స్వేచ్ఛను హరించిన తన దృష్టికి తీసుకవస్తే వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు.

## పిడుగుపాటుకు గడ్డివాములు దగ్ధం

### 50వేల రూపాయల ఆస్తి నష్టం

కొండ మల్లేపల్లి మే 26 ప్రజా జ్యోతి:కొండ మల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పంగ ఏడు కొండలు రైతుకు వున్న రెండు గడ్డివాములు పిడుగుపాటుకు గురై, దగ్ధమై 50వేల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని రైతు కన్నీరు పెట్టుకున్నారు.ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్ష సమయంలో పిడుగు పడి గడ్డివాముకు నిప్పు అంటుకుంది.



# అందరికీ నాణ్యమైన విద్యా, వైద్యం అందించాలని డిమాండ్



చండూర్ ,మే,26(ప్రజాజ్యోతి):భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ చండూరు పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ హాజరై మీడియాతో మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. విద్య వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించాల న్నారు. వైద్యులను ఖాళీగా ఉన్న సిబ్బందిని భర్తీ చేయాలన్నారు. గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేక ఉస్మానియా నిమ్స్ హాస్పటల్ ఎక్కువ మంది వెళ్తున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రులలో అన్ని రకాల పరీక్షలకు సంబంధించి ల్యాబ్లు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలి.రానున్న రోజుల్లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వైద్య రంగం విద్యారంగం సమస్యలపై ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కట్టెల లింగస్వామి, తరుణ్, అనిల్, ధనంజయ్, నరేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# గురువుల బోధనతోనే గౌరవప్రద జీవితం




హాలియా,మే26(ప్రజా జ్యోతి) : ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్యాబుద్ధులతోనే సమాజంలో గౌరవ ప్రధముగా జీవిస్తున్నామని హాలియా పట్టణంలోని నలంద విద్యాలయం పూర్వ విద్యార్థులు అన్నారు.నల్లగొండ జిల్లా హాలియా పట్టణం నలంద విద్యాలయంలో 2004-2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులంతా నాగార్జునసాగర్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దీనికి విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంత హాజరయ్యారు.తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హోదాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారో వారి గురువులకు ఒక్కొక్కరు చెప్పుకుంటూ విలవించారు.దాదాపుగా 20 ఏండ్ల తర్వాత ఒకరినొకరు పలకరించుకుంటూ ఒక్కసారిగా తమ ఉపాధ్యాయులను చూడడంతో భావోద్వేగానికి గురయ్యారు.తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో స్థిర పడడంతో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తపరిచారు.50 మంది పూర్వ విద్యార్థులకు పైగా హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి అల్లర్లను గురువులు బోధించిన విషయాలను గుర్తు చేసుకుంటూ రోజంతా గడిపారు.భవిష్యత్తులో తామంతా ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జలంధర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి,దేవేందర్, సోమయ్య,యడవల్లి రాంబాబు, వెంకట్ రెడ్డి,చలమల వెంకట్ రెడ్డి, సోమిరెడ్డి,రామ్మూర్తి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈదురుగాలుల బీభత్సం.. ఇంటిపై కప్పు ధ్వంసం

చౌటుప్పల్ మే 26 (ప్రజా జ్యోతి: చౌటుప్పల్ మండలంలో ఆదివారం సాయంత్ర ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. ఈదురు గాలుల తాకిడికి మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో మాల్కాపురం శంకరయ్య చెందిన ఇల్లు భారీ ఈదురుగాలులకు పై కప్పు లేచిపోయింది. ఈ సందర్భంగా బాధితులు ఇంటిలోని సామాగ్రి పూర్తిగా దెబ్బతినట్లు తెలిపారు. తమకు ఉన్న ఇల్లు కూలిపోయి రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకుని తమకు నిలువనీడ కల్పించాలని కోరుతున్నారు.


## గౌడ సంఘం నాయకుడు, కీర్తిశేషుడు నీళ్ల నరసింహ గౌడ్ విగ్రహావిష్కరణ

### హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

### కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం, మే 26, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు నీళ్ల నరసింహ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన సొంత వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా విగ్రహం ఏర్పాటు చేశారు. ఆదివారం నీళ్ల నరసింహ గౌడ్ విగ్రహావిష్కరణ చేసి పలువురు నివాళు లర్పించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచులు శికిలమెట్ల శ్రీహరి, కొండ్రెడ్డి నరసింహ, కుటుంబ సభ్యులు నీళ్ల లింగస్వామి గౌడ్, నీళ్ల అశోక్ గౌడ్, నీళ్ల రమేష్ బాబు, కొండ గిరి గౌడ్, గొల్లూరు గణేష్ సాగర్, రాసాల వెంకటేష్, నీళ్ల శ్రీధర్ గౌడ్, గణం నరసింహ, వీరమల్ల కార్తీక్ గౌడ్, గునిగంటి రాజు, ఢిల్లీ వెంకటేష్ గౌడ్, అందే నరేష్, మారగోని శంకర్, నీళ్ల రాములు , నీళ్ల ముత్యాలు, పాశం రాము, నీల నరసింహ గౌడ్, నీళ్ల యాదయ్య, బొమ్మ గోని రమేష్, నీళ్ల నాగరాజు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానిస్తాయి

**క్రీడల గౌరవఅధ్యక్షులు దందోలు యాదగిరి**



నాగారం మే26 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో యోగి టీం.. యంగ్ స్టార్,ఆదర్శ యంగ్ టీమ్ ల పై ఘనవిజయం సాధించిందని ఆదివారం ఒక ప్రకటనలో క్రీడల గౌరవ అధ్యక్షులు దందోలు యాద గిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి ప్రైజ్ గా 6000 /- రూపాయలను డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన యోగి స్టార్ ,(గోవర్ధన్ టీం) గెలుపొందినదని అన్నారు. యువత ఇట్లా క్రీడోత్సవాలను నిర్వహించటం యువత ఆటల పోటీలలో పాల్గొని తన మానసిక, శారీరక, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, పెంపొందించుకో వడం జరుగుతుందని, శారీరిక ఉల్లాసం వలన సర్వరోగ నివారిణి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.యువత సమిష్టి ఐక్యతతో క్రీడాత్సవాలల్లో పాల్గొనడం చాలా సంతోషక రంగా ఉందని తెలిపారు. యువత తలుసుకుంటే దేనినైనా సాధించ వచ్చని హిమాలయ పర్వతాలనైన అవహారో దించవచ్చని తెలిపారు. ఇలా ఇంకెన్నో క్రీడోత్సవాల కార్యక్రమాలను యువత నిర్వహిస్తారని రాబోయే భావితరానికి దిక్సూచిగా నిలుస్తారని తెలిపారు.

## బుచ్చమ్మ భౌతికాయానికి పుష్పమాలలతో శ్రద్ధాంజలి ఘటించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



నాగారం మే26 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పసునూర్ గ్రామనికి చెందిన నరాల బుచ్చ మ్మ శనివారం నాడు అనారోగ్యం కారణం చేత మృతి చెందగా ఇది తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదివారం పసునూరు గ్రామానికి విచ్చేసి బుచ్చమ్మ భౌతికాయానికి పూలమాలతో శ్రద్ధాం జలి ఘటించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిస్తూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియ జేశారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న బుజ్జమ్మను కుటుంబ సభ్యులు కోల్పోవడం బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి ఏగూరి మంజుల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరు వెంకటయ్య,మల్లేపాక రవి, పత్తేపురం శోభన్ బాబు,నరాల నాగయ్య, బుచ్చి రాములు, మధు, నరాల వీరయ్య,సుధాకర్, లక్ష్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక వెంకటయ్య, మల్లెపాక యాకయ్య, సైదులు, వెంకన్న, శ్రీను, ముత్తయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి మే 26( ప్రజా జ్యోతి) నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమ్మల కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పెందట సోము, ఎంపీటీసీల ఫోరం



అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కట్పల్లి పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, సామకొండల్ రెడ్డి, అందోజు నరసింహచార్యులు, బై రోజు సైదాచారి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని వాల్యా తండాలో ఆదివారం 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై కే నరేష్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన ధనావత్ మౌళి రేషన్ కార్డు లబ్ధిదారులు నుండి బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు ఇంటిలో పట్టాల కింద 30 తెల్ల బస్తాలలో నిలువ చేసి ఉంచిందన్న విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలి

**ఆమె 25వ వర్ధంతిలో డిమాండ్**



సంస్థాన్ నారాయణపురం, మే 26, (ప్రజాజ్యోతి) : తెలంగాణ ఉద్యమ కళాకారుని బెల్లి లలిత విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కణం నరసింహ డిమాండ్ చేశారు. బెల్లి లలిత 25వ వర్ధంతిని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బెల్లి లలిత తన ఆట, పాటలతో ప్రజలను ఎంతో చైతన్యవంతం చేసిందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బెల్లి లలిత ముందు నిలిచిందన్నారు. ఆమె చేస్తున్న పోరాటానికి భయపడి పోయి ఆనాటి పాలకులు, బెల్లీ లలితను కిరాతకంగా హత్య చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, అందే నరేష్ యాదవ్, బైకని నరేందర్ యాదవ్, కొప్పు రామకృష్ణ, మర్రి మహేందర్, బద్దం యాదయ్య గౌడ్, నీళ్ల గాలయ్య గౌడ్ ,పందుల యాదగిరి ,కొండ నవీన్, నాతి లక్ష్మణ్, కడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బంగారు మైసమ్మ జాతర, బొడ్రాయి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఆదివారం నిర్వహించిన బంగారు మైసమ్మ తల్లి జాతర, బొడ్రాయి పండుగలలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. దామరచర్ల మండలం వాచ్య తండా లో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ట మూడవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ మండలంలోని టీక్యాతండా గ్రామంలో నిర్వహించిన బంగారు మైసమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ కొర్ర నాగు నాయక్, దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**చిలుకూరులో పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బందితో ఆర్డీవో, తహసీల్దార్**

చిలుకూరు మే 26 (ప్రజా జ్యోతి ): రేపు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా తహసీల్దార్ ధ్రువకుమార్ తెలిపారు. ఆదివారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. మండల వ్యాప్తంగా 2207 ఓట్లు ఉన్నట్లుగా తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఒకేచోట నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా ఎస్ఐ సురభి రాంబాబు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు మంజుల, సీతయ్య, రెవిన్యూ పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

